**Press Release**
**Dt:25.05.2026**

Telangana Government Secures up to ₹13,600 Crore Refinancing Support for Hyderabad Metro Rail.

Major financial boost to Hyderabad Metro; long-term funding to strengthen urban mobility and support future expansion.

New Delhi, May 25, 2026: In a significant step towards strengthening Hyderabad's urban mobility infrastructure, the Government of Telangana has secured up to ₹13,600 crore term loan refinancing facility from Indian Railway Finance Corporation Ltd. (IRFC) for the Hyderabad Metro Rail project.

The agreement was signed on Monday between IRFC, Hyderabad Metro Rail Limited (HMRL) and L&T Metro Rail (Hyderabad) Limited (LTMRHL) in the presence of IRFC CMD & CEO Shri Manoj Kumar Dubey and Telangana Chief Secretary Shri K. Ramakrishna Rao.

Speaking on the occasion, Chief Secretary Shri K. Ramakrishna Rao said that, under the leadership of Hon'ble Chief Minister Shri A. Revanth Reddy, the Telangana Government is firmly committed to improving urban transport infrastructure and providing efficient, sustainable and commuter-friendly public transport in Hyderabad.

He said Hyderabad has emerged as one of the major growth engines of India and strengthening metro connectivity is essential to support the city's rapid economic expansion, reduce traffic congestion and improve the quality of urban life.

The Chief Secretary said the refinancing support from IRFC would provide major financial relief to L&T Metro Rail (Hyderabad) Limited and place the project on a stronger long-term financial footing. He said the arrangement would help reduce the finance cost, improve financial flexibility and support the Government's plans for future expansion of the Hyderabad Metro network.

Shri K. Ramakrishna Rao thanked the Government of India, IRFC team, the L&T team, HMRL team and all concerned officials for their seamless coordination and support in completing this important process.

The programme was also attended by Shri Sarfraz Ahmad, IAS, Managing Director, HMRL; Shri Shivendra Pratap, IAS, Joint Managing Director, HMRL; Shri Adwait Kumar Singh, IAS, Special Secretary, Coordination, GoI Projects & CSS; Shri K.V.B. Reddy, representing L&T Metro Rail (Hyderabad) Limited; Shri A.V.R. Srinivasa Sharma, CFO, L&T HMRL; and other senior officials from IRFC, HMRL and concerned departments.

The ₹13,600 crore facility will be used to refinance existing debt obligations, including non-convertible debentures, commercial papers and working capital loan. The arrangement will provide an orderly exit to existing lenders and significantly improve the long-term financial sustainability of the Hyderabad Metro project.

The facility has been structured over a 20-year tenure with quarterly repayments. It replaces higher-cost debt with competitively priced long-term rupee financing.

The transaction is supported by an unconditional and irrevocable undertaking by the Government of Telangana for servicing all dues payable to IRFC, a State Government guarantee and an RBI-backed direct debit mandate.

Hyderabad Metro Rail Phase-I, spread over 69.2 kilometres across three corridors with 57 stations, is among the largest metro rail projects developed under the public-private partnership model. The network currently caters to over 5 lakh passenger journeys daily and has emerged as a key pillar of sustainable public transportation in Hyderabad.

This refinancing support is expected to strengthen the project’s financial viability and enable the Government of Telangana to accelerate the planned expansion of Hyderabad Metro, including new corridors, improved connectivity to emerging growth areas and enhanced last-mile connectivity across the metropolitan region.

The Government of Telangana views this agreement as a major milestone in creating a stronger foundation for the future phases of Hyderabad Metro and advancing the State’s vision of seamless, efficient and environmentally sustainable public transportation.

The Chief Secretary expressed his heartfelt gratitude and sincere appreciation to Shri Manohar Lal Khattar, Hon'ble Minister, MoHUA and Shri Kishan Reddy, Hon'ble Minister for Coal and Mines, Govt. of India, for their invaluable and continuous support, guidance and encouragement. The Chief Secretary also conveyed his deepest gratitude to the Hon'ble Prime Minister, Shri Narendra Modi, for his unwavering support and able guidance, and particularly acknowledged his magnanimous gesture of announcing three high speed rail corridors for Hyderabad out of the seven announced for the entire country, which would not only transform the connectivity landscape of the city but also propel Hyderabad towards becoming a world-class metropolitan hub, reflecting the Hon'ble Prime Minister's steadfast commitment to the overall growth and development of the State.

<><><>

**పత్రికా ప్రకటన**

**Dt:25.05.2026**

**ఎల్ అండ్ టీ నుండి హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్ –1 టేక్ ఓవర్ కి గరిష్ఠంగా రూ. 13,600 కోట్ల రీ ఫైనాన్సింగ్**

**ఐఆర్ఎఫ్‌సీ తో రుణ ఒప్పందం**

హైదరాబాద్ మెట్రోకు భారీ ఆర్థిక బలం – పట్టణ రవాణా విస్తరణకు దీర్ఘకాలిక నిధుల సమీకరణ

న్యూఢిల్లీ, మే 25, 2026: హైదరాబాద్ నగర పట్టణ రవాణా మౌలిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (IRFC) ద్వారా గరిష్ఠంగా రూ.13,600 కోట్ల రీఫైనాన్సింగ్ కింద రుణం పొందింది.

ఢిల్లీ లో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఐఆర్ఎఫ్‌సీ, ఎల్ అండ్ టీ మెట్రో రైల్ (హైదరాబాద్)లిమిటెడ్, హెచ్‌ఎమ్ఆర్ఎల్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశాయి. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎఫ్‌సీ సీఎండీ & సీఈఓ శ్రీ మనోజ్ కుమార్ దుబే, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో సమర్థవంతమైన, సుస్థిరమైన మరియు ప్రజానుకూల ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉందన్నారు.

దేశ ఆర్థిక వృద్ధికి హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఎదుగుతోందని, నగర వేగవంతమైన అభివృద్ధికి అనుగుణంగా మెట్రో కనెక్టివిటీ విస్తరణ అత్యంత అవసరమని తెలిపారు. ట్రాఫిక్ రద్దీ తగ్గించడంతో పాటు నగర జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో మెట్రో కీలక పాత్ర పోషిస్తోందన్నారు.

రూ.13,600 కోట్ల రీఫైనాన్సింగ్ ద్వారా హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభిస్తుందని, దీని వల్ల ప్రాజెక్టు దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం మరింత బలపడుతుందని ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. ప్రస్తుత రుణ భారం తగ్గడంతో పాటు భవిష్యత్ మెట్రో విస్తరణ ప్రణాళికలకు ఇది దోహదపడుతుందన్నారు.

ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో సహకరించిన కేంద్ర ప్రభుత్వం, ఐఆర్ఎఫ్‌సీ, ఎల్ అండ్ టీ బృందం, హెచ్‌ఎంఆర్ఎల్ మరియు సంబంధిత అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శివేంద్ర ప్రతాప్, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు,ప్రాయోజిత పథకాల సమన్వయ ప్రత్యేక కార్యదర్శి శ్రీ అద్వైత్ కుమార్ సింగ్, ఎల్ అండ్ టీ మెట్రో రైల్ (హైదరాబాద్) ప్రతినిధి శ్రీ కె.వి.బి. రెడ్డి, సీఎఫ్‌వో శ్రీ ఏ.వి.ఆర్. శ్రీనివాస శర్మతో పాటు ఐఆర్ఎఫ్‌సీ మరియు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ రూ.13,600 కోట్ల రుణ సౌకర్యాన్ని నాన్ కన్వర్టిబుల్ డిబెంచర్లు, కమర్షియల్ పేపర్లు మరియు వర్కింగ్ కాపిటల్ రీఫైనాన్సింగ్ వంటి రుణ అవసరాలకు వినియోగించనున్నారు. దీని ద్వారా ప్రస్తుత రుణదాతలకు క్రమబద్ధమైన ఎగ్జిట్ లభించడంతో పాటు ప్రాజెక్టు ఆర్థిక స్థిరత్వం గణనీయంగా మెరుగుపడనుంది.

ఈ రుణాన్ని 20 సంవత్సరాల కాలపరిమితితో, త్రైమాసిక చెల్లింపుల విధానంలో రూపొందించారు. అధిక వడ్డీ రుణాలను తక్కువ వ్యయంతో కూడిన దీర్ఘకాలిక రూపాయి ఫైనాన్సింగ్‌తో భర్తీ చేస్తున్నారు.

ఈ లావాదేవీకి తెలంగాణ ప్రభుత్వ నిర్బంధ మరియు కచ్చితమైన చెల్లింపు హామీ, రాష్ట్ర ప్రభుత్వ గ్యారంటీ, ఆర్‌బీఐ మద్దతుతో డైరెక్ట్ డెబిట్ మాండేట్ వంటి బలమైన క్రెడిట్ ఎన్‌హాన్స్‌మెంట్ వ్యవస్థ మద్దతుగా నిలిచాయి.

69.2 కిలోమీటర్ల పొడవుతో మూడు కారిడార్లు, 57 స్టేషన్లతో నిర్మితమైన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్–1 దేశంలో పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో అభివృద్ధి చేసిన అతిపెద్ద మెట్రో ప్రాజెక్టుల్లో ఒకటి. ప్రస్తుతం ఈ నెట్‌వర్క్ ద్వారా రోజుకు 5 లక్షలకు పైగా ప్రయాణికులు సేవలు పొందుతున్నారు.

ఈ రీఫైనాన్సింగ్ వల్ల హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు ఆర్థిక సామర్థ్యం మరింత బలోపేతం కావడంతో పాటు కొత్త కారిడార్లు, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ, చివరి మైలు కనెక్టివిటీ వంటి విస్తరణ ప్రణాళికలను వేగవంతం చేయడానికి అవకాశం కలుగుతుంది.

హైదరాబాద్ మెట్రో భవిష్యత్ విస్తరణలకు బలమైన ఆర్థిక పునాది ఏర్పరచడంలో ఈ ఒప్పందం ఒక కీలక మైలురాయిగా తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. సుస్థిరమైన, సమర్థవంతమైన మరియు పర్యావరణహిత ప్రజా రవాణా వ్యవస్థ నిర్మాణంలో ఇది ముఖ్యమైన ముందడుగుగా నిలవనుంది.

కేంద్ర గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ మనోహర్ లాల్ ఖట్టర్ , అలాగే బొగ్గు మరియు గనుల శాఖ కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి , వారి అమూల్యమైన, నిరంతర సహకారం, మార్గదర్శనం మరియు ప్రోత్సాహాన్ని అందించినందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణ రావు హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలిపారు. అలాగే ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సహకారం, సమర్థవంతమైన మార్గనిర్దేశానికి ప్రధాన కార్యదర్శి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా, దేశవ్యాప్తంగా ప్రకటించిన ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లలో హైదరాబాద్‌కు మూడు కారిడార్లను ప్రకటించడాన్ని ప్రత్యేకంగా ఆయన ప్రస్తావించారు. ఈ నిర్ణయం నగర కనెక్టివిటీ రంగాన్ని విప్లవాత్మకంగా మార్చడమే కాకుండా, హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి మహానగరంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుందని, ఇది రాష్ట్ర సమగ్ర అభివృద్ధి పట్ల ప్రధాన మంత్రి దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు.

<><><>


between
Indian Railway Finance Corporation,
Hyderabad Metro Rail Limited (HMRL)
and


Indian Railway Finance Corporation,
and


HYDERABAD METRO RAIL
INDIAN RAILWAY FINANCE CORPORATION
Future on Track
L&T Metro Rail
Hyderabad
Loan Signing Ceremony
between
Indian Railway Finance Corporation,
Hyderabad Metro Rail Limited (HMRL)
and